**SET - I** **VII-01T(A)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

**తరగతి : 7** **మార్కులు : 80**

## పార్ట్ - ఎ

**I అవగాహన - ప్రతిస్పందన :** **(24 మార్కులు)**

1. **పద్యపూరణ, భావం** **1×4 = 4**

కసవు గల దిరవు పసులకు,
లస దద్రినదీ మహీజ లతికావలిపెం
పెసగును, గా౦పురమునకును
బొసఁగును బృందావనంబు వొదడచ్చటికిన్

**భావం:** బృందావనం అనే ప్రదేశంలో పశువులకు మేత సమృద్ధిగా ఉన్నది. అక్కడ అందమైన చెట్లు, కొండలు, నదులు, చెట్లు, తీగలు, ఉన్నాయి. నివసించడానికి తగినట్లుగా ఉంది. అక్కడికి వెళదాం పదండి.

**(లేదా)**

పుస్తకముల నీవు పూవు వలెను జూడు
చింపబోకు మురికి చేయఁబోకు
పరుల పుస్తకముల నీవు తెచ్చితివేని
తిరిగి యిమ్ము వేగ, తెలుగు బిడ్డ!

**భావం:** ఓ తెలుగు బిడ్డా! పుస్తకాలను పువ్వుల్లా చూడాలి. చింపవద్దు, మురికి చేయవద్దు. ఇతరుల పుస్తకాలను అడిగి తెచ్చుకుంటే వాటిని త్వరగా తిరిగి ఇచ్చి వేయాలి.

2. అశ్వత్థామ, కృతవర్మ, కృపాచార్యులు మిగిలారు - 1 మార్కు
3. కృష్ణుడు సర్మధర్మాలు బోధించాడు - 1 మార్కు
4. ఉత్తరాయణ పుణ్యకాలం ప్రవేశించగానే యోగమార్గాన దివ్య లోకాలు చేరాడు - 1 మార్కు

5. ఎవరికి పట్టాభిషేకం జరిపించారు? - 1 మార్కు

(పై విధమైన ప్రశ్నలకు 1 మార్కు కేటాయించబడును)

6. ఇక్ష్వాకు వంశానికి చెందినవాడు - 1 మార్కు
7. దిలీప మహారాజు భార్యపేరు సుదక్షిణ - 1 మార్కు
8. సంతానం కలుగకపోవడానికి కారణాన్ని తెలుసుకోవడానికి కులగురువును సందర్శించాడు - 1 మార్కు
9. వశిష్ఠ మహర్షి ఆశ్రమానికి ఎందుకు వెళ్ళాడు? - 1 మార్కు
10. శ్రీలు పొందిగ జీవగడ్డ భరతఖండము - 1 మార్కు
11. భరతఖండంలో వేదశాఖలు వెలిశాయి - 1 మార్కు
12. తమ్ముడిని, చెల్లెలును సంభోదిస్తూ రాయబడింది. - 1 మార్కు
13. ఆదికావ్యం ఎక్కడ వెలిసింది? - 1 మార్కు
14. తల్లిదండ్రులు దైవసన్నిభులతో సమానం - 1 మార్కు
15. నాన్న పనులు పాడుచెయ్యకూడదు - 1 మార్కు
16. కన్నతల్లి మనస్సును కష్టపెట్టకూడదు. - 1 మార్కు
17. పై పద్యానికి శీర్షికను పెట్టండి. - 1 మార్కు

## II వ్యక్తీకరణ -సృజనాత్మకత :

**లఘుప్రశ్నలు**

18. కవిపేరు: దాశరథి కృష్ణమాచార్యులు - ½ మార్కు

    జన్మస్థలం: వరంగల్ జిల్లాలోని చిన్నగూడూరు - ½ మార్కు

    కాలం: 1925-1987 (ఆధునిక కవి) - ½ మార్కు

    రచనలు: అగ్నిధార, పునర్నవం, రుద్రవీణ, ఆలోచనాలోచనాలు, గాలిబ్‌గీతాలు - ½ మార్కు

19. ఆకాశవాణి, దూరదర్శన్‌లలో
    - వ్యాపార ప్రకటనలు - ½ మార్కు
    - ప్రభుత్వ ప్రకటనలు - ½ మార్కు
    - సంక్షేమ ప్రకటనలు - ½ మార్కు
    - వ్యాపార ప్రకటనలు మొదలైన వాటికి - ½ మార్కు

20. శిల్పి గొప్పదనం

- నల్ల బండరాతిని మలిచి భయంకరమైన సింహాల తలలు చెక్కడం.
- మామూలు బండలు శిల్పంగా మారడం వల్ల పసుపు కుంకుమలతో పూజలు అందుకునేటట్లు చేయడం
- రాతిస్తంభంలో పూలగుత్తులు చెక్కడం.
- శిల్పాల చేత మహారాజుల కథలను చెప్పడం.
- శిల్పాల చేయ మహారాజుల కథలను చెప్పడం.
- శిల్పి సుత్తిలో నుండి అద్భుతమైన మానవ విగ్రహాలు వెలువడడం
- మదజలం కారుతున్న ఏనుగును, వాటి పిల్లలను చక్కగా చెక్కి తలమీద కిరీటం లాగా వెలుగొందడం.
- తెల్లరాతిలో అప్సరస సృష్టించడం మొదలగు కారణాల వలన శిల్పి గొప్పవాడుగా పేరుపొందాదు.

(లేదా)

కులమతాలు లేని సమాజంలో ప్రజలందర హాయిగా కలిసిమెలిసి ఉంటారు. కులం కోసం, మతం కోసం ఘర్షణలు, గొడవలు, కొట్లాటలు ఉండవు. చంపుకోవడం, పగలు పెంచుకోవడం లాంటివి ఉండవు.

కుల, మత, వర్ణ దురహంకారం లేని ప్రపంచంలో ప్రజలందరు శాంతిగా, సుఖంగా, హాయిగా జీవిస్తారు. పండుగలను, వేడుకలను, వివాహాలను ఆనందంగా కలిసిపోయి జరుపుకుంటారు.

21. అతిథి మర్యాద కథ ఆధారంగా మానవులందరూ అలవరచుకోవలసిన మంచి గుణాలు.

- అడిగిన వాళ్ళకు లేదనకుండా అన్నం పెట్టడం.
- తమ శక్తి ఉన్నంతమేర దానం చెయ్యడం.
- అన్నదానం, విద్యాదానం, రక్తదానం మొదలగు వాటిని చేతనయినంత చేయడం, చేసినవారిని ప్రోత్సహించడం.
- రాజుల సొమ్ము, ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం కాకుండా చూడడం.
- అన్నార్థులకు, అనాదలకు, బీదసాదలకు, బడుగుజీవులకు, ధనం ఉపయోగపడాలి. అదే ముక్తికి మార్గం.

(లేదా)

**శీను గురించిన సొంత మాటలు**

- శీను ఎర్రటి నిక్కరు, తెల్లని షర్టు తొడుక్కుని చూడడానికి ముద్దుగా ఉన్నాడు.
- చిన్న పిల్లవాడు కావున కుర్రతనపు చేష్టలు చేస్తుంటాడు.
- దసరా సెలవులకు ఇంటికి వెళ్ళి నాలుగు రోజులు ఆలస్యంగా ఇంటికి వచ్చాడు.
- నాన్న ఉండమన్నాడని అబద్దాలు చెప్పాడు.
- ఊరికి వెళ్ళాలనే కోరికతో నాన్నమీద అబద్ధాలు చెప్పడం.
- శీను మామయ్య మందలించగానే సిగ్గుతో తలదించుకోవడం, మారిపోయిన వాడిలాగా ప్రవర్తించడం.
- మామయ్య దండించగానే "ఎప్పుడూ అబద్దం ఆడకూడదు మామయ్యా" అని నిజం నిజం అని అనుకున్నాడు.

22. **కృష్ణుడికి చదువంటే ఇష్టం ఎందుకనగా**

- కృష్ణుడికి చదువంటే చాలా ఇష్టం.
- కొత్త పుస్తకాలు, వేసుకోవడం, కొత్త బట్టలు కట్టుకొని శుభ్రంగా కనిపించవచ్చు.
- పాఠశాలలో అందరికంటే ఎక్కువ మార్కులు తెచ్చుకొని మొదటి వాడిగా నిలువవచ్చు.
- బాగా చదివే పిల్లలను ఉపాధ్యాయులందరూ బాగా మెచ్చుకుంటారు.
- తండ్రి కనిపించగానే బొమ్మలు, తిండిపదార్థాలు అడగకుండా పుస్తకాలు కావాలని అడగడం వలన శీనుకు చదువంటే ఇష్టం అని తెలుస్తుంది.

(లేదా)

ఒకరి మీద ఒకరు ఆధారపడడం అనేది మన సంస్కృతిలో చాలా గొప్పది – ఎందుకనగా

- ప్రాచీన కాలం నుండి ఆదిమానవులు, జంతువుల మాదిరి ప్రకృతి మీద ఆధారపడి జీవించేవారు.
- క్రమక్రమంగా వాళ్ళు చేసే పనులను బట్టి వృత్తులు ఏర్పడ్డాయి.
- వృత్తులను బట్టి కులాలు ఏర్పడ్డాయి.
- నాగరికత క్రమంగా పెరుగుతున్నకొద్దీ ప్రజల మధ్య సంబంధాలు పెరుగుతూ వచ్చాయి.
- ఒకరికి కావలసిన వస్తువులు ఇంకొకరు తయారుచేయడం, వాటిని ఇచ్చిపుచ్చుకోవడం మొదలగు అవసరాల వల్ల ఇచ్చిపుచ్చుకోవడం అనే మంచి సంప్రదాయం వెలువడింది.

23. **నినాదాలు**

- దేశభాషలందు తెలుగు లెస్స
- ఏ దేశమేగినా ఎందుకాలిడినా తెలుగు తల్లిని పొగడరా
- తెలుగు భాష కన్నతల్లి వంటిది.
- తెలుగు మనజాతి వెలుగు
- తెలుగు వల్ల కలుగు నిండు గౌరవం మెరుగు

(లేదా)

**లేఖ**

| | | |
|---|---|---|
| ఊరిపేరు: , తేది: | – | 1 మార్కు |
| సంభోదన | – | 1 మార్కు |
| విషయము (విహారయాత్ర | – | 4 మార్కు |
| ఇట్లు | – | 1 మార్కు |
| చిరునామా | – | 1 మార్కు |

## పార్ట్ - బి

**III భాషాంశాలు** **(20× 1= 20 మార్కులు)**

24. కాంతి (బి)
25. కన్ను (సి)
26. అజాగ్రత్తగా (ఎ)
27. అగౌరవం (డి)
28. విపినాలలో, అరణ్యాలలో (బి)
29. ధనం, సంపద (డి)
30. విద్దె (ఎ)
31. దూరం (బి)
32. అతి + అంత (బి)
33. ఉత్వసంధి (సి)
34. భయమును, భక్తియును (బి)
35. ద్విగుసమాసం (ఎ)
36. విశేషణం (సి)
37. తిని (సి)
38. చేతన్, చేన్, తోడన్, తోన్ (బి)
39. పంచమీ (ఎ)
40. అవ్యయం (సి)
41. సంయుక్తవాక్యం (బి)

42.,43. : అర్థవంతమైన వాక్యాలతో పదప్రయోగం చేస్తే మార్కులు ఇవ్వవచ్చును.